# మేష సంక్రమణం

శ్రీ విశ్వావసు నామ సంవత్సర చైత్ర పౌర్ణమి (తత్కాల కృష్ణ పాడ్యమి) ఆదివారం తెల్లవారితే సోమవారం అనగా తేది 13/14-04-2025 తెల్లవారుజామున 3-23 గంటలకు స్వాతి నక్షత్రం మొదటి పాదం, తుల రాశి, కుంభ లగ్నంలో సూర్యుడు మేషరాశిలోకి ప్రవేశిస్తున్నాడు.

**ఫలితం:** కృష్ణ పాడ్యమి- శుభకరం, సోమవారం- సుభిక్షం, స్వాతి నక్షత్రం- పంటల సమృద్ధి, వజ్రం నామ యోగం- సువృష్టి, కౌలవ కరణం- సువృష్టి, తెల్లవారుజామున- సుభిక్షం, కుంభ లగ్నం- స్వల్ప వృష్టి, మఖాది నక్షత్ర మండలం- హానికరం.

**సాముదాయిక ఫలితం:** ప్రజలలో చైతన్యం, ఆధ్యాత్మికత పెరుగుతుంది. వ్యవసాయదారులకు అనుకూలమైన వర్షాలు ఉంటాయి. తద్వారా సంతోషంతో జీవనం కొనసాగిస్తారు. అక్కడక్కడా వర్షాభావ సూచనలు కూడా ఉంటాయి. పంటలు సమృద్ధిగా పండుతాయి. పొరుగు దేశాలతో వైరభావం ఏర్పడుతుంది.

**వర్షం-ఆఢకము-ఫలము:** రవి రాజు కావడం వల్ల ఈ సంవత్సరం రెండు తూముల వర్షం కురుస్తుంది. సముద్రంలో 9 భాగాలు, పర్వతాలపై 9 భాగాలు, భూమిపై 2 భాగాల వర్షం కురుస్తుంది.

**ఆఢకదారుని నిర్ణయం- ఫలం:** ఈ సంవత్సరంలో శని మీన రాశి మొదటి పది భాగాలలో సంచరించుట వల్ల, వర్షాఢకం బాల్యావస్థలో ఉన్న బ్రాహ్మణుడి హస్తగతమై ఉన్నందున దుర్భిక్షం, భయోత్పాతాలు సంభవిస్తాయి. ఆహార ఉత్పత్తుల ధరలు పెరుగుతాయి.

- **రోహిణి కార్తె:**

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం వైశాఖ కృష్ణ త్రయోదశి ఆదివారం తేది 25-5-2025 నాడు ఉదయం 9-30 గంటలకు అశ్విని నక్షత్రం, చతుర్థ పాదం మేష రాశి, పూర్ణ జలరాశి అయిన కర్కాటక లగ్నంలో మహిష వాహనంపై రోహిణి కార్తె ప్రవేశిస్తున్నది. ఫలం: పురు- పురుష యోగం: వర్షాభావం, సూర్య- చంద్ర యోగం: వర్షించును, కర్కాటక లగ్నం: సువృష్టి, వాయునాడి: సవాయు వర్షాలు కురుస్తాయి.

- **మృగశిర కార్తె:**

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం జ్యేష్ఠ శుక్ల ద్వాదశి ఆదివారం తేది 8-6-2025 నాడు ఉదయం7-17 గంటలకు స్వాతి నక్షత్రం, చతుర్థ పాదం, తుల రాశి, పాద జలరాశి అయిన మిథున లగ్నంలో జంబుక వాహనంపై మృగశిర కార్తె ప్రవేశిస్తున్నది. ఫలం: పురుష- స్త్రీ యోగం: వృష్టి, చంద్ర- సూర్య యోగం: వర్ష యోగం, మిథున లగ్నం: సామాన్య వృష్టి, వాయు నాడి: వాయువుతో కూడిన వర్షం.

- **ఆరుద్ర కార్తె:**

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం జ్యేష్ఠ కృష్ణ ద్వాదశి ఆదివారం తేది: 22-6-2025 నాడు ఉదయం 6-19 గంటలకు భరణి నక్షత్రం రెండో పాదం మేష రాశి ప్రయుక్త పాద జలరాశి అయిన మిథున లగ్నం మూషిక వాహనంపై ఆరుద్ర కార్తె ప్రవేశిస్తున్నది. ఫలం: స్త్రీ -పురుష యోగం: సువృష్టి, చంద్ర-చంద్ర యోగం: సామాన్య వృష్టి, మిథున లగ్నం: స్వల్పవృష్టి, కృష్ణ ద్వాదశి: శుభ ప్రదం, ఆదివారం: పశువులకు అరిష్టం, భరణి నక్షత్రం: అశుభప్రదం (వ్యాధి భయం), సుకర్మ యోగం: సుభిక్షం, మిథున లగ్నం: వర్ష సమృద్ధి.







